క్లుప్తంగా

మేళ్లచెరువు శివాలయంలో సంకటహర చతుర్థి పూజలు



పూజలో పాల్గొన్న భక్తులు

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం సంకటహర చతుర్థి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, పుణ్యావచనము, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సహస్రనామార్చన, మహాలింగార్చన, పుష్పార్చన చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ శంభిరెడ్డి, అర్చకులు విష్ణువర్ధన్ శర్మ, ధనుంజయశర్మ, శాగంరెడ్డి శంభిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డురవాణా శాఖా జిల్లా అధికారి పూజలు

మేళ్లచెరువు శివాలయంలో సోమవారం రోడ్డు రవాణా శాఖ జిల్లా అధికారి సురేష్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారికి అభిషేకం నిర్వహించి ఆయనకు స్వామివారి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం స్వామివారి శేషవస్త్రం, పూలమాలతో ఆయనను సత్కరించారు.

ప్రభుత్వ పాఠశాలకు దాతల సహకారం మరువలేనిది



విద్యార్థులకు డైరీలు, టై, బెల్టులు అందజేస్తున్న ఎంఈఓ సలీం షరీఫ్

కోదాడరూరల్ : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిదని ఎంఈఓ ఎండి.సలీం షరీఫ్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని బాలికల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పలువురు దాతలు బహూకరించిన డైరీలు, టై, బెల్టులను అందజేసి మాట్లాడారు. అనంతరం దాతలను ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం వరమ్మ, వార్డు మాజీ కౌన్సిలర్ గుండెల సూర్యనారాయణ, దాతలు పిడతల శంకర్, దండాల శ్రీనివాసరెడ్డి, పిడతల శ్రీను, టీచర్స్ గంగభవాని, స్వరూప, కవిత, సుజాత, పరంజ్యోతి ఉన్నారు.

ప్రభుత్వ భూమిలోని బోరు పూడ్చాలని వినతి

మఠంపల్లి : మండలంలోని భీల్యానాయక్‌తండాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పక్కన గల ప్రభుత్వ భూమిలో స్థానిక నాయకుడు అక్రమంగా ఏర్పాటు చేసిన బోరు పూడ్చాలని బీజేపీ గిరిజన, ఎస్సీ మోర్చాల మండల నాయకులు కోరారు. ఈమేరకు సోమవారం మఠంపల్లి తహసీల్దార్, ఎంపీడీఓకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు బానోతు రంగానాయక్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ఆరాల సైదులు, నాయకులు నాగరాజునాయక్, నాగానాయక్, జగన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండాలి

హుజూర్‌నగర్ : విద్యార్థులు మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్, విద్యార్థి కౌన్సిలర్ వై.రామమూర్తి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ వాడకంతో దుష్పరిణామాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు బ్రహ్మచారి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారావు, నరసింహరాజు, నాగుల్ మీరా, శోభారాణి, ఉపేంద్ర, జ్యోతి, రవిబాబు, గ్రంథపాలకులు శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ప్రిన్సిపాల్ డి.విజయనాయక్ అధ్యక్షతన మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో శిక్షణ పొందిన సివిక్స్ అధ్యాపకుడు డాక్టర్.కొల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు డాక్టర్.జానీపాషా, కర్నాటి శ్రీధర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి

హుజూర్‌నగర్ : భూ సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పి.హుస్సేన్ అన్నారు. సోమవారం మండలంలోని శ్రీనివాసపురంలో నిర్వహించిన ఆ సంఘం నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆయన విమర్శించారు. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ.12 వేలు వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నాయకులు తంగేళ్ల గోపరాజు, నూకల లక్ష్మీనరసింహ, అంజయ్య, సైదిరెడ్డి చందా, నంది, రాములమ్మ, తిరపమ్మ, అన్నపూర్ణ, శేషమ్మ, భాగ్యశ్రీ పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మించారు.. వదిలేశారు

అసంపూర్తిగా మున్సిపల్ పార్క్ నిర్మాణ పనులు

- ఐదేళ్ల క్రితం శంకుస్థాపన
- వాకింగ్ ట్రాక్, ఆటవస్తువులు, లైటింగ్ ఏర్పాటుపై నిర్లక్ష్యం
- వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్న పట్టణప్రజలు



పార్క్ స్థలంలో ఏపుగా పెరిగిన కంపచెట్లు



మున్సిపల్ పార్క్ గేటుకు తాళం వేసి ఉన్న దృశ్యం

నేరేడుచర్ల : పట్టణ ప్రజలకు కాలక్షేపం, విశ్రాంతి, వ్యాయామం కోసం పురపాలక నిధులు రూ. 63 లక్షల వ్యయంతో ఐదేళ్ల క్రితం చేపట్టిన మున్సిపల్ పార్క్ పనులు అసంపూర్తిగానే వదిలేశారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ ఏర్పడి కొత్త పాలకవర్గం ఎన్నికైన తరువాత 2020 జూన్ 29న అప్పటి పురపాలక, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల రామారావు, అప్పటి విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి, అప్పటి ఎంపీ, ప్రస్తుత మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పార్క్ పనులకు శంకుస్థాపన చేశారు. కానీ కాంట్రాక్టర్ పార్క్ పనులను వెంటనే ప్రారంభించకుండా ఆలస్యం చేశారు. ఎట్టకేలకు పనులు ప్రారంభించినా కేవలం ప్రహరీ మాత్రమే నిర్మించి గేట్లు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నాడు. ప్రహరీ నిర్మాణ పనులకు బిల్లులు చేయించుకొని మిగిలిన పనులను అసంపూర్తిగా వదిలేశాడు. అయితే పార్క్‌లో మట్టిపోసి వాకింగ్ ట్రాక్, లైటింగ్, ఆట వస్తువులు ఏర్పాటు చేయాల్సి ఉంది. కాంట్రాక్టర్ పనులు చేపట్టకున్నప్పటికీ మున్సిపల్ అధికారులు మాత్రం ఎలాంటి ఒత్తిడి చేయకపోవడం గమనార్హం.

పార్క్ నిండా కంపచెట్లు..

నేరేడుచర్ల పట్టణ జనాభా 14 వేల మంది ఉండగా 15 వార్డులుగా విభజించారు. పట్టణంలో మున్సిపల్ పార్క్ పనులు పూర్తయితే పట్టణ ప్రజలు సేద తీరేందుకు, వ్యాయామం చేసుకునేందుకు, పిల్లలు ఆడుకునేందుకు ఎంతో అనువుగా ఉంటుంది. పార్క్ అందుబాటులోకి వస్తుందని ప్రజలు కూడా ఎంతో ఆశగా ఎదురుచూశారు. కానీ ప్రజల ఆశ నిరాశగానే మిగులుతోంది. ఐదేళ్లుగా పార్క్ పనులను అసంపూర్తిగా వదిలివేయడంతో ఆ స్థలంనిండా పిచ్చ మొక్కలు, సర్కార్, తుమ్మ చెట్లు ఏపుగా పెరిగాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి అసంపూర్తిగా వదిలివేసిన పార్క్ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మున్సిపల్ పార్క్ పనులు పూర్తిచేయాలి



నేరేడుచర్లలో అసంపూర్తిగా వదిలివేసిన పార్క్ పనులను పూర్తి చేయాలి. పార్క్ పనులు ప్రారంభించి ఐదేళ్లయినా నేటి వరకు పూర్తి చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. ఇప్పటికైనా పార్క్ పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకరావాలి.

– పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నేరేడుచర్ల

కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇస్తాం



నేరేడుచర్ల మున్సిపల్ పార్క్‌ను అసంపూర్తిగా వదిలివేసిన కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేస్తాం. త్వరలో పార్క్ పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటాం.

– యడవల్లి అశోక్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్, నేరేడుచర్ల

ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలి



డీటీకి వినతిపత్రం అందజేస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

నేరేడుచర్ల : నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు కోరారు. ఈమేరకు సోమవారం నేరేడుచర్ల తహసీల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి డిప్యూటీ తహసీల్దార్ మానికకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వారం రోజుల నుంచి ఎండల తీవ్రతతో నారు మళ్లు ఎండుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం నాయకులు కత్తి శ్రీనివాస్‌రెడ్డి, యల్లబోయిన సింహాద్రి, రావుల సత్యం, చిలకరాజు శ్రీను, వెంకట్, నర్సింహారావు, మంగ్త, అంజయ్య, రామకృష్ణ ఉన్నారు.

భూసమస్యలు పరిష్కరించాలని వినతి



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

గరిడేపల్లి : భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు సోమవారం గరిడేపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేసి అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి చట్టంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. గ్రామాల్లో భూములను సర్వే చేసి ఎవరైతే భూమి మీద ఉండి పట్టా లేకుండా ఉన్నారో వారికి పట్టాలు ఇచ్చి నకిలీ పట్టాదారులను రికార్డుల నుంచి తొలగించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అప్పయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకుడు త్రిపురం సుధాకర్‌రెడ్డి, సీపీఐ మండల కార్యవర్గ సభ్యుడు ఎడ్ల అంజిరెడ్డి, పోకల ఆంజనేయుడు, ప్రధాని సైదులు, కుందూరు వెంకటరెడ్డి, గోధుమల ఈశ్వరచారి, దర్శన్, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ధ్యేయం



సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న పీఆర్‌టీయూఅధ్యక్ష కార్యదర్శులు

నేరేడుచర్ల : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే పీఆర్‌టీయూ ధ్యేయమని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తంగేళ్ల జితేందర్‌రెడ్డి, ప్రధాన కారదర్శి తీగల నరేష్ అన్నారు. సోమవారం నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న ప్రభుత్వ పాఠశాలలో పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చందమళ్ల వెంకన్న, మండల అధ్యక్షుడు యడవల్లి సత్యనారాయణరెడ్డి, నాయకులు బట్టు మధు, మాతంగి సైదులు, చల్లా ప్రభాకర్‌రెడ్డి, కట్టా శ్రీనివాస్‌రెడ్డి, శివశంకర్, మామిళ్ల శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, వీరబాబు, నాగవాణి, భానుమతి, జానకిరాములు, లింగారావు ఉన్నారు.

ఉద్యోగులకు పీఆర్‌సీ అమలు చేయాలి



సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఉపాధ్యాయులు

మోతె : ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పీఆర్‌సీ అమలు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కోశాధికారి జి.వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మోతె మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు పెండింగ్ 5 డీఏలు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కారన్యదర్శి ఏల శీనయ్య, మండల ప్రధాన కార్యదర్శి డి.నరేందర్, కోశాధికారి శ్రీనివాస్, పాపిరెడ్డి, చాంప్లా, వీరన్న పాల్గొన్నారు.

'బహుజనగణమన' పుస్తకం ఆవిష్కరణ



నడిగూడెంలో పుస్తకావిష్కరణలో పాల్గొన్న గ్రామస్తులు

నడిగూడెం : తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు, సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ రచించిన బహుజనగణమన పుస్తకాన్ని సోమవారం నడిగూడెం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు, రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు ఎండి.ఖలీల్ అహ్మద్, బెల్లంకొండ సత్యనారాయణ, ఎం.శోభన్‌బాబు, శ్రీదేవి, సురేందర్‌రెడ్డి, జూలూరి వెంకటాచారి, బీరవల్లి సీతారామ్‌రెడ్డి, నోముల బుచ్చయ్య, చలపతి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

మేళ్లచెరువు : జూలూరి గౌరీశంకర్ రచించిన బహుజనగణమన పుస్తకాన్ని సోమవారం మండల కేంద్రంలోని శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో బీసీ సంఘం మండల నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాలేటి రామారావు, బండి భిక్షం, జనిగ సైదులు, సాంభయ్య, వీరబాబు, కొండలు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నానో మెటీరియల్ ఉపయోగించి మెరుగైన నైపుణ్యం అందించొచ్చు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్‌కుమార్

అనంతగిరి : నానో మెటీరియల్‌ను ఉపయోగించి దృఢమైన, సౌకర్యవంతమైన నిర్మాణాలు చేపట్టి సివిల్ ఇంజనీర్లకు మెరుగైన నైపుణ్యాన్ని అందించవచ్చని నానోస్పాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఆశోక్ చింతకుట్ల అన్నారు. సోమవారం స్థానిక అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఏఐసీటీఈ అటల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సదస్సును కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సురేష్‌కుమార్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. శిక్షణ తరగతులకు నాసిక్, హైదారాబాద్, విజయవాడ, విశాఖపట్నం, ఖమ్మం, కడప, వరంగల్, ప్రాంతాల నుండి 51 మంది అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. సివిల్ విభాగాధిపతి ఎస్.నరేష్, హ్యుమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ షేక్ ఉమర్ పాషా పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



అవగాహన కల్పిస్తున్న కమిషనర్ అశోక్‌రెడ్డి

నేరేడుచర్ల : పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి అన్నారు. వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 6వ వార్డులో తడి, పొడి చెత్తపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముందుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్.శ్రీనివాస్‌రావు, వార్డు ఆఫీసర్లు, ప్రజాప్రతినిధులు, సమభావన సంఘాల మహిళలు ఉన్నారు.

నోట్ బుక్స్, బ్యాగుల పంపిణీ



విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగులు పంపిణీ చేస్తున్న ఆశాజ్యోతి ఫౌండేషన్ సభ్యులు

అనంతగిరి : మండలంలోని వాయిలసింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆశా జ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్వీ విద్యాసంస్థల వైస్ చైర్మన్ గద్దె రఘు మాట్లాడుతూ.. గ్రామంలోని మూడు పాఠశాలల విద్యార్థులకు 200 బ్యాగులు, 1200 వందల నోట్ బుక్స్‌ను ఆశాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పింపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు, ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావు, హెచ్ఎం చలసాని శేఖర్, గ్రామపెద్దలు వెంపటి వెంకటేశ్వరరావు, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం భవసింగ్, ఆర్ జ్యోతి, దాములూరి సుబ్బారావు, గరిడేపల్లి వెంకన్న, సుంకరి వీరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీరగంగదేవి బోనాల పండుగ



బోనాలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు

గరిడేపల్లి : మండలంలోని పరెడ్డిగూడెం గ్రామంలో శ్రీవీరగంగాదేవి గణపతి సుబ్రహ్మణ్యేశ్వర సహిత నాగేశ్వరి అమ్మవారి బోనాల పండుగను సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ప్రదర్శనగా ఆలయానికి చేరకొని ప్రదర్శనలు అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. పాడి పంటలు, పశు సంపద చల్లగా ఉండాలని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వీరంరెడ్డి లక్ష్మిశంభిరెడ్డి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

19, 20 తేదీల్లో సీపీఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు

కోదాడ : కోదాడలో ఈ నెల 19, 20వ తేదీల్లో నిర్వహించబోయే సీపీఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ములకలపల్లి రాములు కోరారు. సోమవారం కోదాడలోని సీపీఎం కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పార్టీ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ఎం.ముత్యాలు, నరసింహారావు, నాగాటి రాములు, అలసగాని బ్రహ్మయ్య, వేనేపల్లి వెంకటేశ్వరరావు, దాసరి శ్రీను, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కోదాడరూరల్ : మండలంలోని దోరకుంటకు చెందిన ట్రాక్టర్ యూనియన్ నాయకుడు వెంకటి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వెంకటిది నిరుపేద కుటుంబం. దీంతో వెంకటి కుటుంబానికి ట్రాక్టర్ యూనియన్ సభ్యులు సోమవారం రూ.5వేల నగదును అందజేసి అండగా నిలిచారు. చౌడం హనుమంతరావు, గోపు సైదులు, సతీష్, సైదులు, జానయ్య, శేఖర్, వీరబాబు, గోపి, అరీఫ్ ఉన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి స్వగ్రామంలో ఘన స్వాగతం



నల్లబండగూడెంలో ప్రజలకు అభివాదం చేస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు

కోదాడరూరల్ : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన నారపరాజు రామచంద్రరావుకి ఆయన స్వగ్రామమైన కోదాడ మండలం నల్లబండగూడెంలో పార్టీలకతీతంగా ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి వెంట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ ఏర్పాటు చేసిన బీజేపీ దిమ్మె వద్ద పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తదనంతరం బీజేపీ మండల అధ్యక్షుడు పుల్లారావు ఇంట్లో సహపంక్తి భోజనం చేశారు. ఆయనను పలు పార్టీల నాయకులు, స్థానికులు పలు సంఘాల నాయకులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

నేటి తరానికి దొడ్డా నారాయణరావు ఆదర్శం

- మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్‌రావు, రమావత్ రవీందర్‌నాయక్



దొడ్డా నారాయణరావు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న భాస్కర్‌రావు, రవీందర్‌నాయక్

చిలుకూరు : స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఎంపీపీ దొడ్డా నారాయణరావు నేటి తరానికి ఆదర్శమని మిర్యాలగూడెం, దేవరకొండ మాజీ ఎమ్మెల్యేలు ఎన్.భాస్కర్‌రావు, రమావత్ రవీందర్‌నాయక్ అన్నారు. సోమవారం చిలుకూరులోని దొడ్డా నారాయణరావు ఇంట్లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దొడ్డా నారాయణరావు ప్రజాప్రతినిధిగా, సీపీఐ నాయకుడుగా, తెలంగాణ సాయుధ పోరాట యోధుడిగా మహోన్నత వ్యక్తిగా ప్రజల్లో పేరు తెచ్చుకున్నారని అన్నారు. దొడ్డా ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో దొడ్డా కుటుంబసభ్యులు దొడ్డా సురేష్, రమేష్, చిలుకూరు పీఏసీఎస్ చైర్మన్ అలసకాని జనార్దన్, మాజీ జెడ్పీటీసీ భట్టు శివాజీనాయక్, జిల్లా కోఆప్షన్ మాజీ సభ్యుడు జానిమియా, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, అక్కినపల్లి జానకీరామాచారి, అంబాల రాంబాబు, బీఆర్ఎస్ నాయకులు తాళ్లూరి శ్రీను, షేక్ పాషా, కొడారు రాంబాబు, రఫి, రాజు సీపీఐ జిల్లా, మండల నాయకులు కొండా కోటయ్య, దొడ్డా వెంకటయ్య, కొడారు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న సంతాపం..

దొడ్డా నారాయణరావు మృతి పట్ల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే కోదాడ మాజీ ఎమ్మెల్యే వీరేపల్లి లక్ష్మీనారాయణరావు దొడ్డా కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

అన్ని వర్గాలకు సేవ చేయడమే ధ్యేయం



విద్యార్థులకు పెన్నులు, నోట్‌బుక్స్ అందజేస్తున్న వాసవీ, వాసవీ వనితా క్లబ్ సభ్యులు

హుజూర్‌నగర్ : అన్ని వర్గాలకు సేవ చేయడమే తమ ధ్యేయమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి అన్నారు. సోమవారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు హుజూర్‌నగర్ వాసవీ క్లబ్, వాసవీ వనితా క్లబ్ లెజెండ్‌ల ఆధ్వర్యంలో నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు. 10వ తరగతిలో జిల్లా టాపర్‌గా నిలిచిన మౌనికకు సిల్వర్ కాయిన్, త్రిషకు రూ.500ను రాచకొండ విజయలక్ష్మి బహూకరించారు. విద్యార్థినులిద్దరికీ రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.లక్ష్మీనరసింహారావు రూ.1 వేయి చొప్పున అందజేశారు. అనంతరం వాసవి సత్రంలో మున్సిపల్ కార్మికులు పదిమందికి చీరలు అందజేశారు. పోస్టుమాన్, పేపర్ బాయ్‌ని సన్మానించారు. పేద ఆర్యవైశ్య మహిళలు ముగ్గురికి నగదు, ఒకరికి 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు, మట్టపల్లిలోని గోశాలకు 6 సీలింగ్ ఫ్యాన్లు దాతల సహకారంతో అందజేశారు. కార్యక్రమాలకలో బి.కృష్ణ, వి.శబరి, కె.పాపారావు, వి.కొండలు, ఝాన్సీరాణి, వెంకటేశ్వర్లు, హరీష్, లీల, రమేష్, వి.నాగేశ్వరరావు, వి.వెంకయ్య, డి.నాగేశ్వరావు, సతీష్, రామనరేష్, నరసింహారావు, శ్రీమన్నారాయణ, శ్రీనివాసరావు, సతీష్, ప్రవీణ్, స్వామి, గోపి, అనంతరాములు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేసేవరకూ పోరాడుతాం



హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసే వరకూ ప్రజల పక్షాన పోరాటం చేస్తామని మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. సోమవారం తిరుమలగిరిలో సీఎం రేవంత్ రెడ్డి సభ నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, మండల ప్రధాన కార్యదర్శి ఎస్‌డీ అబ్దుల్ నబితో కలిసి పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. పోలీసుల పహారాలో సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. ఇందిరమ్మ పాలన అంటే అక్రమ అరెస్టులే అని మరోసారి నిరూపించారని ఆయన అన్నారు. అరెస్టైయిన వారిలో బీఆర్ఎస్ నాయకులు షేక్ అలీ, నరసింహారావు, సైదులు, నరసింహారావు ఉన్నారు.

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

మునగాల : ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారంతుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొత్త రేషన్‌కార్డులు పంపిణీ చేయనున్న నేపథ్యంలో మండలంలోని సీపీఎం నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. స్వరాజ్యం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తుగా నాయకులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుడికి రేషన్‌కార్డు మంజూరు చేయాలని కోరారు. అరెస్టయిన వారిలో సీపీఎం మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య, బొల్ల కృష్ణారెడ్డి, డి.స్టాలిన్‌రెడ్డి ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

రంగస్థల నటుడికి సత్కారం

హుజూర్‌నగర్ : పయోనీర్ జాతీయ అవార్డు గ్రహీత, రంగస్థల నటుడు డాక్టర్ గుంటి పిచ్చయ్యకు సోమవారం పట్టణంలోని టౌన్‌హాల్‌లో స్పందన నాట్య కళామండలి ఆధ్వర్యంలో పుష్ప కిరీటం, మెడల్, షీల్డ్ అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, కళాకారులు కొట్టు లక్ష్మీనారాయణ, ధూళిపాళ్ల రామకృష్ణ ప్రసాద్, గోపనబోయిన వెంకటేశ్వర్లు, దొంతగాని సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కత్రం నిర్మల మృతి బాధాకరం

అనంతగిరి : కోదాడ పబ్లిక్ క్లబ్ మాజీ చైర్మన్ కత్రం నారాయణరెడ్డి భార్య కత్రం నిర్మల సోమవారం మృతి చెందారు. కిష్టాపురంలో ఆమె మృతదేహానికి కోదాడ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యర్నేని వెంటరత్నంబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యును పరామర్శించారు. కత్రం నిర్మల మృతి బాధాకరమని అన్నారు. ఆయన వెంట కొణతం శ్రీనివాసరెడ్డి, సుంకరి నాగయ్య, రావెళ్ల కృష్ణారావు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

హుజూర్‌నగర్ : మఠంపల్లి మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు మంత్రి ఉత్తమ్ సహకారంతో మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మఠంపల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాణోతు బాబునాయక్ అందజేశారు. కార్యక్రమంలో దారావత్ నాగరాజు, రాజా, తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడి హేయమైన చర్య

నడిగూడెం : హైదరాబాద్‌లోని మేడిపల్లిలో గల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు చెందిన కార్యాలయంపై దాడి చేయడం హేయమైన చర్య అని ప్రోగ్రెసివ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగుల వీరాంజనేయులు అన్నారు. సోమవారం నడిగూడెంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దాడికి పాల్పడిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అనుచరులు, జాగృతి కార్యకర్తలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో సోమవారం ఆకుపాముల గ్రామానికి చెందిన చల్లా ఏడుకొండలు– సుజాత దంపతుల కుమార్తె చల్లా అనిత పుట్టినరోజును పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకురాలు నాగిరెడ్డి విజయమ్మ, ఇన్‌చార్జ్ వాచేపల్లి జ్యోతి, కాంగ్రెస్ పార్టీ కోదాడ నియోజకవర్గ నాయకుడు పందిరి నాగిరెడ్డి, ఎమ్మెస్ కళాశాల ఇన్‌చార్జ్ శ్రీనివాసరావు, చల్లా గణేష్ పాల్గొన్నారు.

మట్టపల్లి మేజర్‌కు నీటిని విడుదల చేయాలి

హుజూర్‌నగర్ : సాగర్ ఎడమ కాల్వ ద్వారా మట్టపల్లి మేజర్‌కు పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేయాలని కౌలు రైతు సంఘం నాయకుడు దుగ్గి బ్రహ్మం కోరారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వానాకాలం సాగుకు ఇప్పటికే రైతులు వరి విత్తనాలు వెదజల్లేందుకు సన్నద్ధమవుతున్నారని తెలిపారు. నారు సిద్ధంగా ఉన్నా బావులు, బోర్ల ద్వారా సాగు నీరు అందకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నాయకులు జి.వెంకట్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, జితేందర్‌రెడ్డి, అంజిరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి ఎస్ఐకి సన్మానం

గరిడేపల్లి : గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్‌ను సోమవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎస్ఐ అభినందించారు. ఎమ్మార్పీస్, ఎంఎస్పీ మండల కోఆర్డినేటర్లు కుర్రి వెంకన్న, కోట వీరస్వామి, పోలేపల్లి రాంబాబు, గుండెపంగు అభిషేక్, చిలక సైదాబాబు, వినోద్, బరిగెల సతీష్, కడప వీరస్వామి, విజయ్‌కుమార్, శేఖర్, పవన్ తదితరులు ఉన్నారు.